ప్రజాశక్తి

శుక్రవారం 19 డిసెంబర్ 2025 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల





మార్కాపురం కౌన్సిల్

నెగ్గిన అవిశ్వాసం సక్రమం కాదు..



చైర్మన్‌గా చిర్లంచర్ల కొనసాగింపు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో ఎప్పుడూ జరగని వింత ఘటన చోటు చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీ కృష్ణపై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లు కాదని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఈ మేరకు మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుండి చైర్మన్‌గా చిర్లంచర్ల బాలమురళీకష్ణ కొనసాగింపుపై జారీచేసిన ఉత్తర్వులు ఆలస్యంగా గురువారం వెలుగులోకి రావడం గమనార్హం.

మార్కాపురం మున్సిపాలిటీలో 35 వార్డుల్లో వైసిపి తరపున 30 మంది కౌన్సిలర్లు ఎన్నికయ్యారు. టిడిపి తరపున మరో ఐదు గురు ఎన్నిక కాబడ్డారు. మున్సిపల్ చైర్మన్‌గా వైసిపి తరపున చిర్లంచర్ల బాలమురళీకృష్ణతో పాటు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అప్పట్లో పోటీ పడ్డారు. అప్పటి ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి ఇద్దరి మధ్య రాజీ చేసి.. పదవీ కాలాన్ని చెరి సగం అని పంపకం చేశారు. ముందుగా బాలమురళీకష్ణ పదవిలో కూర్చునేలా ఒప్పందం జరిగింది. ఆ తర్వాత చిర్లంచర్ల ఒప్పందానికి తిలోదకాలు ఇచ్చారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్‌గా ఎన్నికైన డాక్టర్ కనకదుర్గకు చైర్మన్‌గా అవకాశం దక్కలేదు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. అప్పటికే చిర్లంచర్లపై అసహనంతో ఉన్న పలువురు వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో 12 మంది చేరిపోయారు. మరికొందరు టిడిపికి బయట నుండి మద్దతు ఇచ్చారు. ఈ నేపథ్యంలో టిడిపి తరపున చైర్మన్‌గా రేస్‌లో ఉన్న కౌన్సిలర్ వక్కలగడ్డ రమ్యస్వాతికి అవకాశం కల్పించాలని టిడిపి అధిష్టానం తీర్మానించింది. ఎమ్మెల్యే కందుల సహకారంతో 24 మంది కౌన్సిలర్ల సంతకాల తో అవిశ్వాస నోటీసును అప్పట్లో కలెక్టర్‌కు అందజేశారు. ఆ తర్వాత జూన్ 11వ తేదీన అవిశ్వాస సమావేశం జరిగింది. ప్రత్యేక అధికారిగా ఓబులేసు ▶ 3లో

'ఉపాధి హామీ'కి తూట్లు.!

- సవరణలతో రాష్ట్రంపైనా ఆర్థిక భారం
- ఇప్పటికీ నోరు విప్పని కూటమి పెద్దలు
- నేడు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరసనలు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పార్లమెంటులో ఉపాధిహామీ చట్టానికి కేంద్రం సవరణలు చేసింది. కేవలం మహాత్మాగాంధీ పేరు మార్పుతో ఆగలేదు. చట్టాన్ని మార్చేశారు. సవరణల పేరుతో దీన్ని భవిష్యత్‌లో లేకుండా చేసేందుకు వ్యూహరచన చేశారు. రాష్ట్రంపైనా ఆర్థిక భారం పడనుంది. మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపట్టే పనులకు కేంద్రం తన వాటాను తగ్గించింది. దీంతో ఈ పద్ధతిలో చేపట్టే పనులకు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు భరించాల్సి ఉంది. దీంతో గ్రామాల్లో చేపట్టే పనులు ఆగిపోతాయి. దీనిపై పాలకపక్ష నేతలు ఇప్పటికీ నోరువిప్పలేదు. కూటమి నేతలు మౌనం దాల్చారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టినా ఇక్కడ కనీసం తమ వైఖరి ఏమిటో కూడా చెప్పడం లేదు. ప్రతిపక్ష వైసిపి కూడా దీనిపై స్పందించలేదు. అంటే ఈ చట్టం ఏమైనా తమకు పట్టదా? నిర్వీర్యం చేస్తున్నా పట్టించుకోరా? అన్నదే చర్చ సాగుతోంది.

యుపిఏ హయాంలో వామపక్షపార్టీల పోరాటంతోనే ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చింది. కరువు సమయాల్లోనూ, పనులు లేని సమయాల్లో పేదలకు ఏటా వందరోజుల పనిదినాలు కల్పించాలన్నది ఈ చట్టం ఉద్దేశం. కేంద్రమే దీనిని నిధులు మంజూరు చేస్తుంది. దక్షిణాది రాష్ట్రాల్లో చూస్తే ఏపిలోనే ఎక్కువగా ఈ చట్టం అమలులో ఉంది. ఉపాధి పనులు చేపట్టంతో పాటు మెటీరియల్ కాంపోనెంటు కింద కొన్ని పనులు చేపడుతున్నారు. ఈ తరహా పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకూ పదిశాతం మాత్రమే నిధులు ఇవ్వాల్సి ఉంది. గ్రామీణప్రాంతాల్లో చేపట్టే పనులకు అందుబాటులో ఉన్న నిధులను మ్యాచ్ చేసి పనులు చేపడుతున్నారు. ఈ ఏడాది జిల్లాలోనూ ఈ తరహా పనులు రూ.225 కోట్లు వరకూ ఉన్నాయి. మిగతా పనులు లేబర్‌కాంపోనెంట్ కింద చేపట్టారు. ఇప్పటి వరకూ రూ.403 కోట్లు వరకూ పనులు చేపట్టారు. అయితే ఈ చట్టంయ సవరణల్లో ప్రమాదరమైన అంశం ఏమిటంటే మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపట్టే పనులకు కేంద్రం తన వాటాను తగ్గించింది. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుంది. అంటే గ్రామాల్లో పనులు చేపట్టలేరు. ఇటీవలే సిమెంటు రోడ్లు, డ్రైన్లు వంటివి ఎక్కువగా గ్రామాల్లో చేపట్టారు. భవిష్యత్‌లో ఈ తరహా పనులు చేపట్టాలంటే భారం కానుంది. ఈ పరిస్థితుల్లో దీనిపై వామపక్షాలు ఆందోళనలకు పిలుపునిచ్చాయి. దీన్ని కాపాడుకునేందుకు సిపిఎం శుక్రవారం నాడు జిల్లా వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. కూలీలను తరలించేందుకు సన్నాహాల్లో ఉన్నారు. దీనికి తూట్లు పొడవటమే కాకుండా భవిష్యత్‌లో చట్టం ఉంటుందా? లేదా? అనే సందేహాలు కూడా కలిగేలా సవరణలు చేస్తున్నారు. ఉపాధిహామీ చట్టం నిర్వీర్యం చేసేందుకు కేంద్రం తీసుకునే చర్యలకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కే మాబు వెల్లడించారు. కూలీలు ఎక్కడికక్కడ నిరసనల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

'టెట్' నిబంధనలు

విద్యావ్యవస్థకు అవమానం

- 2010 కి ముందు నియమితులైన వారికి మినహాయించాలి..
- ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం తీవ్రం
- యుటిఎఫ్ ధర్నాలో నేతల హెచ్చరిక



ధర్నా చేస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

రెండు మూడు దశాబ్దాల అనుభవం గడించి వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు టెట్ నిబంధనలు విద్యా వ్యవస్థను అపహాస్యం చేసేదిగా ఉందని యుటిఎఫ్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ఉపాధ్యాయులపై భారంగా పరిణమిస్తున్న టెట్, ఎఫ్‌ఎల్ఎన్ వంటి ప్రభుత్వ నిబంధనలను వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) గురువారం సాయంత్రం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించింది. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2010కి ముందు డిఎస్సీ ద్వారా నియామకం పొందిన సీనియర్ ఉపాధ్యాయులకు కూడా టెట్ తప్పనిసరి చేయడం అవివేకం అన్నారు. డీఎస్సీ ద్వారా నియసూమకమై ఏటా 5 రోజులపాటు విద్యా సంబంధమైన అంశాలపై శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష పెద్ద శిక్షగా విమర్శించారు. ఎన్ సిఇటి నిబంధనల వల్ల రాష్ట్రంలో 1.60 లక్షల మంది ఉపాధ్యాయుల్లో లక్ష మంది ఉపాధ్యాయులు టెట్ రాయవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. సుప్రీం కోర్టు తీర్పును సవాలు చేస్తూ మొదటగా స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రివ్యూ పిటిషన్ వేసింద న్నారు. కేరళ, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాలు కూడా ప్రభుత్వం తరపున పిటిషన్లు వేసిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్‌లో ఎంపి కష్ణ దేవరాయలు ఈ అంశంపై ప్రశ్నించినప్పటికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమస్యను గాలికి వదలి వేసినట్లు దుయ్యబట్టారు. ఆర్థిక పరమైన అంశం కాకున్నా టెట్ విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని, ప్రభుత్వ చర్యలను ఖండిస్తున్నట్లు ప్రకటించారు.

సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు ▶ 3లో



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న ప్రకాశం కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ

▶ మెయిన్ 5లో

పాఠశాలకు మైకు బహూకరణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని రామచంద్రకోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ స్కూలుకు పాఠశాలకు పూర్వ విద్యార్థిని దర్శనం దీపిక తల్లిదండ్రులు దర్శనం పెద్దకోటయ్య, శాంతకుమారి దంపతులు రూ.6,000 విలువైన మైక్ సెట్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కావేటి వెంకటేశ్వర్లు గారికి పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ దర్శనం లాబాను, డానియల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని దీపికను వారి తల్లిదండ్రులకు పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు.

సబ్ స్టిట్యూటెడ్ సర్వీసు నోటీసు
మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, చీరాల.
ఓ.యస్.నెంబర్ : 176/2025

బిట్వీన్ :-
పుప్పాల హేమంత్ నాగసాయి .....వాది
Vs
పిన్నిట్ల అంజన్ కుమార్ .... ప్రతివాదులు

To,
1.పిన్నిట్ల అంజన్ కుమార్, S/o జానకి రామయ్య, డోర్ నెంబర్ 1-9-3, వైకుంఠపురం, చీరాల.

పైనంబరు కేసులో వాది పుప్పాల హేమంత్ నాగసాయి మీ పైప్రాంశరీ నోట్ల బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి యున్నారు. మీరు దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైకోర్టు వారు మీకు సమన్లు సబ్ స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. మీరు ది.22-12-2025న ఉదయం పది గంటల ముప్పై నిముషాలకు పైకోర్టులో స్వయంగా కాని, న్యాయవాది గారి ద్వారా కానీ హాజరయి మీసమాధానము ఇవ్వవలసి ఉన్నది. మీరు హాజరుకాని పక్షమున మీపరోక్షమందు కేసు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియ జేయడమైనది.

ఇట్లు,
M.V CHALAPATHI RAO,
Advocate
Paparajuthota
CHIRALA-523155 (A.P.)
Ph: 9985854833

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో
O.S.No.55/2025

కొమ్మాలపాటి రాంబాబు ......వాది
Vs.
కందిమళ్ళ సింగయ్య ......ప్రతివాది

ప్రకటన

To
ప్రతివాది
కందిమళ్ళ సింగయ్య S/o కృష్ణయ్య
డోరు.4-64, కొటికలపూడి గ్రామము,
అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.

పై దావాలో మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై నంబరు దావాలో నోటీసును ఈప్రకటన ద్వారా కోర్టు వారు జారీ చేసి మీహాజరు నిమిత్తం ఈ దావాను తేది.22-12-2025నకు వాయిదా వేశారు. కావున మీరు ఆతేదిన ఉదయం గం:10-30 ని:లకు పై కోర్టువారి ఏదుట స్వయముగా గానీ, వకీలు ద్వారాగానీ హాజరై పైపిటిషన్‌లో మీఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పైపిటిషనును మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడ మయినది.

వాయిదా తేది: 22-12-2025

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్‌బాబు.
వాది తరుపు న్యాయవాదులు, అద్దంకి.

లింకు దస్తావేజులు పోయినవి

తులసి తనూజ అను నా తాలూకు ఆస్తికి సంబంధించిన నెం.2196/1976రు గల లింకు దస్తావేజును తీసుకుని ది.15.12.2025వ తేదిన పర్చూరులోని మా బంధువుల నివాసం నుండి నరసరావుపేటకు వెళ్తుండగా తిమ్మరాజుపాలెం అన్నంబొట్లవారిపాలెం మార్గమధ్యలో పడిపోయినది. వెదికిననూ దొరకలేదు. దస్తావేజు దొరికిన వారు దయచేసి నాకు అందించగలరని మనవి. చిరునామా: తులసి తనూజ, భర్త: చంద్రమోహన్, నరసరావుపేట, సెల్ నెం. 9848519685.

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా పొదిలి ఇస్లాంపేట D.No.1173 A వాస్తవ్యులు **ముల్లా ఖాదర్ బాషా గారి కుమారుడు ముల్లా ఖాదర్ నవాజ్ షరీఫ్** అనువారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఈ క్రింది నోటీసును ఇవ్వడమైనది.

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం బ్రహ్మణ నిడమానూరు గ్రామం D.No.1147 వాస్తవ్యులు నందం ఉమామహేశ్వరరావు గారి భార్య నందం విజయలక్ష్మి అను వారి వద్ద నా క్లయింటు షెడ్యూల్ దాఖలా స్థిరాస్థిని విక్రయించుకొనుటకు 26-11-2025న స్థిరాస్థి విక్రయ ఖరారు అగ్రిమెంటు పొందియున్నారు. షెడ్యూల్ దాఖలా స్థిరాస్థి గురించి ఎవర్కైనా ఎటువంటి అభ్యంతరములు అయినా ఉన్నట్లయితే వ్రాతపూర్వకంగా ఈ నోటీసును ప్రకటించిన తేది నుండి వారం రోజులలోపల వారి అభ్యంతరములను తెలియజేయవలెను. లేనిచో ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి పై తెలిపిన వారి వద్ద నుండి నా క్లయింటు క్రమమైన రిజిష్టరు విక్రయపత్రంను పొందబడును.

షెడ్యూల్: ప్రకాశం జిల్లా ఒంగోలు స.రి.యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో చేరిన ఒంగోలు రూరల్ గ్రామ సర్వే నెం.61లో య.14-33సెంట్లులో య.1-90సెంట్లున్నూ, సర్వే నెం.62లో య.4-72సెంట్లులో య.2-40 సెంట్లున్నూ వెరసి ఏకప్రదేశముగాయున్న య.4-30సెంట్లులో య.2-78సెంట్లులో ప్లాటు నెం.132రు దాఖలా డోర్ నెం1-110రు సమీపమున గల తూర్పువైపున గల ఖాళీ స్థలమునకు హద్దులు. **తూర్పు:** ప్లాటు నెం.133రు. స్థలం ఈ దిశ 75అ.లు, **దక్షిణం:** ప్లాటు నెం.143రు. స్థలం ఈ దిశ 18అ.లు, **పడమర:**ప్లాటు నెం.132రు.లో నిల్వ స్థలం ఈ దిశ 75అ.లు, **ఉత్తరం:** 30 అ.లు వెడల్పుగల రోడ్డు ఈ దిశ 18అ.లు, ఈ హద్దులలోని ఖాళీ స్థలం విస్తీర్ణం 1350 చ.అ లు లేక 18 గదుల 54 చ.అలు లేక 150 చ.గ.లు లేక 125.46 చ.మీలు ఖాళీ స్థలము పై ప్రకారం నీకు నేను ఈ విక్రయ ఖరారు అగ్రిమెంటు వ్రాయించి ఇవ్వడమైనది.

సం/- మేకల రామమూర్తి, అడ్వకేట్
ఒంగోలు, సెల్: 9866911718

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా పొదిలి, ఇస్లాంపేట డి.నెం. 1173A వాస్తవ్యులు ముల్లా ఖాదర్‌బాషాగారి కుమారుడు ముల్లా ఖాదర్ నవాజ్‌షరీఫ్ అనువారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఈ క్రింది నోటీసును ఇవ్వడమైనది.

నా క్లయింటు తే 26.11.2025 సం॥న ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం బ్రాహ్మణ నిడమానూరు గ్రామ కాపురస్తుడు 1. నందమూరి వెంకటేశ్వర్లుగారి భార్య అనసూయమ్మ, 2. వింజమూరి వెంకయ్యగారి కుమారుడు వెంకటేశ్వర్లు అనువారి వద్ద నుండి షెడ్యూల్ దాఖలా స్థిరాస్థిని విక్రయించుకొనుటకుగాను, తే. 26.11.2025 సం॥న షెడ్యూల్ దాఖలా స్థిరాస్థిని గురించి స్థిరాస్థి విక్రయ ఖరారు అగ్రిమెంటును పొందియున్నారు. షెడ్యూల్ దాఖలా స్థిరాస్థి గురించి ఎవర్కైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నట్లయితే వ్రాతపూర్వకంగా ఈ నోటీసును ప్రకటించిన తేది నుండి వారం రోజుల లోపల వారి అభ్యంతరములను తెలియ జేయవలెను. లేనిచో ఎటువంటి అభ్యంతరములు లేనట్లుగా భావించి పై తెలిపిన వారి వద్ద నుండి నా క్లయింటు క్రమమైన రిజిష్టర్ విక్రయపత్రమును పొందబడును.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా ఒంగోలు స.రి. యిలాకా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో చేరిన ఒంగోలు రూరల్ గ్రామ సర్వే నెం. 61రులో య. 14.33 సెంట్లులో య. 1-90 సెంట్లున్నూ సర్వే నెం. 62రులో య 4.72 సెంట్లులో య. 2-40 సెంట్లున్నూ వెరసి ఏకప్రదేశముగాయున్న య 4.30 సెంట్లులో య 2-78 సెంట్లులో ప్లాటు నెం. 132రు దాఖలా డోర్ నెం. 1-110రు సమీపమున గల పడమర వైపున గల ఖాళీ స్థలమునకు హద్దులు. **తూర్పు:** ఈ ప్లాటు నెం. 132రులో నిల్వ స్థలం ఈ దిశ 75 అ.లు, **దక్షిణం:** ప్లాటు నెం. 143రు స్థలం ఈ దిశ 18 అ.లు, **పడమర:** ప్లాటు నెం. 131రు స్థలం ఈ దిశ 75 అ.లు, **ఉత్తరం:** 30 అ.లు వెడల్పుగల రోడ్డు ఈ దిశ 18 అ.లు

ఈ హద్దులలోని ఖాళీ స్థలం విస్తీర్ణం 1350 చ.అ.లు లేక 18 గదుల 54 చ.అ.లు లేక 150 చ.గ.లు లేక 125.46 చ.మీ.లు

ఇట్లు **మేకల రామమూర్తి,**
అడ్వకేట్, ఒంగోలు. సెల్: 98669 11718

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

కరీంనగర్ జిల్లా పెద్దపల్లి మండలానికి చెందిన యాతాతి రమేష్‌బాబు తండ్రి సౌల్‌రాజుకి సంబందించి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన 1. 152/2013, 2.154/2013, 3.155/2013, బొమ్మినేని దుర్గారాణి భర్త యాతాతి రమేష్‌బాబుకి చెందిన 153/2013 నెంబర్లు గల ఒరిజినల్ డాక్యుమెంట్లు ఈనెల 15వ తేదిన యర్రగొండ పాలెంలో మోటారు సైకిల్‌పై జిరాక్స్ తీయించుకు నేందుకు జిరాక్స్ సెంటర్‌కు వెళుతుండగా కవర్ జారి కింద పడి పోయినది. ఆడాక్యుమెంట్లు ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యడల ఈక్రింది అడ్రసుకు తెలియ జేయగలరు.

ఇట్లు
యాతాతి రమేష్‌బాబు
తండ్రి సౌల్‌రాజు
జీవన హాస్పటల్
కర్మన్ ఘాట్, హైదరాబాద్
సెల్ నెంబర్ : 9346028313

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 225/2021

సూరా చిన్నమ్మ ..వాది
యెదరి
పోతిరెడ్డి శంకరరెడ్డి మరియు ఇతరులు ....ప్రతివాదులు

To
6వ ప్రతివాది చిరునామా
రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై పిటిషన్ మరియు దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము19-12-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 19-12-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 19-12-2025 ఇట్లు
కాకునూరి హిమశేఖర్ రెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.:535/2021
in
O.S.No:213/2021.

రాగిపిండి వెంకటరెడ్డి ...పిటిషనర్/ వాది.
వర్సెస్
మూలే రెండవ నరసింహం
...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు.

To,
R2) మూలే నాగమ్మ
భర్త రెండవ నర్సింహం, వయసు 65,
R3) మూలే నాగరాజు
తండ్రి రెండవ నరసింహం, వయసు 38,
R6) మూలే అంకయ్య తండ్రి రెండవ నరసింహం, వయసు 32, **R2,R3,R6** అందరూ హిందువులు, వ్యవసాయం,R/o సిద్ధారెడ్డిపల్లి గ్రామం, గార్లపేట పంచాయతి, మర్రిపూడిమండలం, ప్రకాశంజిల్లా.

పైనంబరు పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తమై తేదీ:23-12-2025దిన వాయిదా కలదు. కావున సదరు తేదీన మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట ఉదయం గం.10-30ని.లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని ఎడల మీపరోక్షమున తీర్మానించబడనని తెలుసు కొనవలెను.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులమేరకు //
వాయిదా తేదీ:23-12-2025.

ఇట్లు
ఎస్.ఎం.బాషా,
వాది తరపు అద్వకేట్స్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 324/2025

మిచ్చునగట్ల అలియాస్
మిచగంట్ల వెంకటేశ్వర్లు ..వాది
వర్సస్
బిజ్జల కిషోర్ వగైరాలు .. ప్రతివాదులు

To,
ప్రతివాదుల చిరునామా
D1)బిజ్జల కిషోర్ తండ్రి వెంకటసుబ్బారావు, వయస్సు 55సం.లు, హిందూ, వైశ్య, వ్యాపారం,
D2)బిజ్జల సుబ్రహ్మణ్యం తండ్రి వెంకటసుబ్బారావు, వయస్సు 60సం.లు, హిందూ, వైశ్య, వ్యాపారం,
D1,D2ల చిరునామా బివిఎస్ఆర్ గోల్డ్ షాప్, మెయిన్ బజార్,కంభం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 02-01-2026న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచోమీ పరోక్షమందు సదరు దావానువిమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 17-12-2025 ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వర రావు,
వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.:864/2025,
I.A.:865/2025,
I.A.:866/2025 in
O.S.No:176/2017.

గుర్రం సుబ్బయ్య (డైడ్) మరియు ఇతరులు
... పిటిషనర్/ వాది.
వర్సెస్
ఓలేటి జయరాములు మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు.

To,
4వ రెస్పాండెంట్/ 4వ ప్రతివాది
తలపనేని లక్ష్మీనరసింహం తండ్రి నరసింహం, వయసు 65, హిందూ, వ్యవసాయం, R/O నరసాపురం గ్రామం, గార్లపేట పంచాయతీ, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.
7వ రెస్పాండెంట్/ 7వ ప్రతివాది
తలపనేని నరేష్, తండ్రి లక్ష్మీనరసింహం, వయసు 22, హిందూ,R/o నరసాపురం గ్రామం, గార్లపేట పంచాయతీ, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తమై తేదీ:22-12-2025దిన వాయిదా కలదు. కావున సదరు తేదీన మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట ఉదయం గం.10-30ని.లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని ఎడల మీపరోక్షమున తీర్మానించబడనని తెలుసుకొనవలెను.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులమేరకు //
వాయిదా తేదీ:22-12-2025.

ఇట్లు
ఎస్.ఎం.బాషా,
వాది తరపు అద్వకేట్స్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269

సబ్ స్టిట్యూటెడ్ సర్వీసు నోటీసు
మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, చీరాల.
ఓ.యస్.నెంబర్ : 183/2025

బిట్వీన్ :-
పుప్పాల హేమంత్ నాగసాయి .....వాది
1.పిన్నిట్ల లక్ష్మి
2.పిన్నిట్ల అంజన్ కుమార్ .... ప్రతివాదులు

To,
1.పిన్నిట్ల లక్ష్మి W/o అంజన్ కుమార్
డోర్ నెంబర్ 1-9-3, వైకుంఠపురం, చీరాల.
2. పిన్నిట్ల అంజన్ కుమార్, S/o జానకి రామయ్య, డోర్.నెంబర్. 1-9-3, వైకుంఠపురం, చీరాల.

పైనంబరు కేసులో వాది పుప్పాల హేమంత్ నాగసాయి ప్రతి వాదులైన మీ పైప్రాంశరీ నోటు బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి యున్నారు. మీరు దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైకోర్టు వారు మీకు సమన్లు సబ్ స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. మీరు ది.22-12-2025న ఉదయం పది గంటలముప్పైనిముషాలకు పైకోర్టులో స్వయంగా కాని, న్యాయవాది గారి ద్వారా కానీ హాజరయి మీ సమాధానము ఇవ్వవలసి ఉన్నది.మీరు హాజరుకాని పక్షమున మీపరోక్షమందు కేసు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియ జేయడమైనది.

ఇట్లు,
M.V CHALAPATHI RAO,
Advocate
Paparajuthota
CHIRALA-523155 (A.P.)
Ph: 9985854833

దావా సమన్లు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో చీరాల
OS. No : 69/2022

Between:
బ్యాంక్ ఆఫ్ ఇండియా చీరాల.
రిప్రజెంటెడ్ బై ఇట్స్ constituted attorney holder ......వాది
మరియు
1.కాకి రత్నాకర బాబు వగైరా ....ప్రతివాదులు

To
D3) గండికోట నాగమణి , W/o శ్రీనివాసరావు, 43 సం.లు, నివాసము D.NO.23-6-28, Near S.V.C. House, థామస్ పేట, చీరాల.

పై నెంబరు దావాని వాది అయిన బ్యాంకు వారు. 1 మరియు 2 ప్రతివాదుల నుండి రావలసిన లోను బాకీని రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. దావా విచారణ సమయంలో రెండవ ప్రతివాది అయిన మీ భర్త గారు మరణించగా అతని వారసులుగా 3 నుండి 5 ప్రతివాదులు ని అనగా మిమ్ములను, మీ కుమారుడు, కుమార్తెని వారసులుగా కోర్టు వారు దావాలో impleade చేసియున్నారు. ఈ దావా కి సంబంధించి మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది.22-12-2025వ తేదిన ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కాని హాజరై మనవి చేసుకొనవలెను, లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు,
బందారుపల్లి హేమంత కుమార్,
B.Com, BL
అడ్వకేట్ & నోటరీ (భారత ప్రభుత్వం)
చర్చి కాంపౌండ్, చీరాల.
Cell : 9440242350

---

e-ప్రొక్యూర్ మెంట్ స్వల్పకాలిక టెండర్ నోటీసు.

కార్యనిర్వాహక ఇంజనీరు ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఒంగోలు వారి కార్యాలయపు e- ప్రొక్యూర్ మెంట్ స్వల్పకాలిక టెండరు నిట్ నెం. 79/2025-26 నుండి 87/2025-26, తేది. 18.12.2025 ద్వారా అంచనా విలువ రూ. 40.00 లక్షలలోపు గల 09 పనులకు మరియు కార్యనిర్వాహక ఇంజనీరు ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. బాపట్ల వారి నిట్ నెం. 17/2025-26 నుండి 18/2025-26,తేది. 18-12-2025, 02 పనులకు అర్హత గల కాంట్రాక్టర్ల నుండి e-ప్రొక్యూర్ మెంట్ ద్వారా ఆన్ లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. టెండర్ షెడ్యూళ్ళును తేది:24-12-2025 రా. గం11.30 నుండి తేది: 31-12-2025 మ.గం02.30 వరకు డౌన్లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివర తేది: 31-12-2025 సా.గం.04.00 వరకు మరియు బిడ్లు తేది: 31-12-2025 సా.గం. 04.30 నుండి తెరవబడును. ఇతర వివరముల కొరకు సెల్ 9908661999 కు ఫోను చేసి తెలుసుకొనవచ్చును.

సం// పి.భాస్కరబాబు
కార్యనిర్వాహక ఇంజనీరు
ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి., ఒంగోలు

పల్స్ పోలియోను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - మద్దిపాడు

ఈనెల 21 పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేసి, పోలియో రహిత సమాజం సాధిద్దామని ప్రకాశం జిల్లా 104 నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. పల్స్ పోలియోపై అవగాహన కల్పిస్తూ స్థానసిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు.మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్ పల్స్ పోలియో కార్యక్రమం పై ఆశా , అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లకు, ఎంఎల్‌హెచ్‌పిలకు పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. ఈనెల 21న 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. . 22, 23, తేదీలలో ఆశా, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అన్వేష్ కుమార్, డాక్టర్ వినీల చౌదరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్. రజిత కుమారి, సీనియర్ అసిస్టెంట్ శాంత కుమారి, హెల్త్ సూపర్‌వైజర్లు కె.బాల కోటయ్య, ఏ.నాగరాజి, అంగన్‌వాడీ సూపర్వైజర్ పద్మావతి, ప్రాథమిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది

కనిగిరి : వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో పల్స్ పోలియోపై గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కనిగిరి యుపిహెచ్‌సి గాళ్లపేట రోడ్డు, ఇందిరా కాలనీ పరిధిలోని సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ నెల 21న నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేసి విధివిధానాలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు కనిగిరి అర్బన్ పరిధిలో 28 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిఆరు. ఓ మొబైల్ కేంద్రం, ఆర్టీసీ బస్టాండ్‌లో ట్రాన్సిట్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 4,587 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఫణి కుమార్, ప్రియర్షణానంద, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ విజయభాస్కర్, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

టంగుటూరులో వ్యక్తి హత్య

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పాత వడ్డెరపాలెంలో గుర్తుతెలియని వ్యక్తులు ఓ వ్యక్తి దారుణంగా హత్య చేశారు. స్థానిక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న యనమలమంద వెంకటరమణయ్య (55) హత్యకు గురయ్యారు. వెంకటరమణయ్య బుధవారం రాత్రి 9 గంటల సమయంలో తమ బంధువులతో ఫోన్‌లో మాట్లాడాడు. తర్వాత హైదరాబాద్‌లో ఉన్న వెంకట రమణయ్య కుమారుడు ఫోన్ చేశాడు. రమణయ్య ఎంతకు లిఫ్ట్ చేయలేదు. దీంతో తన స్నేహితులు హేమంతు, పవన్ కు ఫోన్ చేశాడు. వారి వచ్చి చూడగా వెంకట రమణయ్యతో గాయాలతో మృతి చెంది ఉన్నాడు. ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఘటనా స్థలం వద్ద ఎలాంటి ఆధారాలు దొరకలేదని తెలిపారు. నిందితులు దొంగతనానికి వచ్చి హత్య చేశారా, లేక మరి ఎవరన్నా హత్య చేశారా అనే విషయం తేలాల్సి ఉందన్నారు. శింగరాయకొండ సిఐ హాజరత్తయ్య కేసు దర్యాప్తు చేస్తున్నాడు. సమీప ప్రాంతంలోని సిసి కెమెరాల పుటేజిని పరిశీలిస్తున్నారు. డిఎస్‌పి వెంట టంగుటూరు ఎస్ఐ వి.నాగమల్లీశ్వరరావు, జరుగుమల్లి ఎస్ఐ బి. మహేంద్ర, స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు.

'టెట్' నిబంధనలు విద్యావ్యవస్థకు అవమానం

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చిన తీర్పు పేరుతో ఉపాధ్యాయుల్లో భయాందోళనలు సష్టిస్తున్నారని, ఈ తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని మంత్రి ప్రకటించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసిన సందర్భంలోనైనా ఈ అంశాన్ని ప్రస్తావించకపోవడం ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతప్తిని రేకెత్తిస్తోందన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళిక పేరుతో ఆదివారాలు, రెండో శనివారాలు, పండుగ రోజుల్లోనూ పని చేయించడం, ప్రతిరోజూ పరీక్షలు నిర్వహించి అదే రోజు మార్కులు అప్లోడ్ చేయాలని ఆదేశించడం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పెరిగిందన్నారు. ప్రాథమిక స్థాయిలో అమలు చేస్తున్న 75 రోజుల ప్రణాళిక కూడా ఇదే విధంగా ఒత్తిడిని కలిగిస్తోందన్నారు. విద్యాసంబంధం లేని అంశాలు ప్రవేశపెట్టి ఉపాధ్యాయులపై వత్తిడి పెంచడం తుగ్లక్ చర్యగా విమర్శలు చేశారు. ఈ చర్యల వల్ల విద్యార్థులు చదువుకుదూరవుతారని హెచ్చరించారు. 2025 జూన్‌లో బదిలీ అయిన వందలాది ఉపాధ్యాయులను ఇప్పటివరకు రిలీవ్ చేయకపోవడం దారుణమని, అదే సమయంలో కొత్తగా 1146 మంది అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని చూపుతోందన్నారు. సింగిల్ టీచర్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సెలవులు కూడా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు అప్షనల్ సెలవులు కాగితాలకే పరిమితమయ్యాయని తెలిపారు.

యుటిఎఫ్ జిల్లా నాయకులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యావగాహన లేని వ్యక్తులను విద్యావ్యవస్థకు అధికారులుగా నియమించడం వల్ల విద్యావ్యవస్థ భ్రష్టుపట్టి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రికార్డులకోసం, అంతర్జాతీయ నిధులు రాబట్టడం కోసం అభ్యాసనకు ఉపయోగపడని అంశాలు ప్రవేశపెట్టి ఉపాధ్యాయులను వేదించడం సరికాదన్నారు.


ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి శేషయ్య మాట్లాడుతూ నూతన విద్యా, వైద్యం, వ్యవసాయం, పెన్షన్, విధానాల పేరున ప్రభుత్వ రంగాలు నిర్వీర్యం చేస్తున్నట్లు ఆరోపించారు. అనంతరం డిమాండ్లు తో కూడిన వినతిపత్రంను విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బత్తుల శ్రీనివాసరెడ్డికి అందజేశారు.

కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, కే వెంకయ్య, ఎం సంధ్యారాణి, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, కిలారి వెంకటేశ్వర్లు, పాలపర్తి రామాంజనేయులు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సి హెచ్ రాంబాబు, వై.వి వెంకట్రావు, ఆర్ నారాయణ, రమణమూర్తి, తాత వెంకటేశ్వర్లు, ఎం.మాలకొండయ్య, సుధాకర్‌రావు, దార్ల శ్రీనివాసరావు, దామ కొండప నాయుడు బి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

బాలికల హాస్టల్‌లో సౌకర్యాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి -చీమకుర్తి

చీమకుర్తిలోని బాలికల సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఆర్. బ్రహ్మయ్యకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి.దేవరాజు, నాయకులు శ్రీకాంత్, బిల్లీ గ్రామ్, రణబీర్ బందం బాలికల హాస్టల్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ వసతి గృహంలో అనేక సమస్యలు ఉన్నట్లు తెలిపారు. వాష్ రూమ్స్ లేవని తెలిపారు. భోజనం నాణ్యతగా లేదని విద్యార్థులు తెలిపినట్లు వారు తెలిపారు. తక్షణమే హాస్టల్‌లోని సమస్యలు పరిష్కరించాలని కోరారు.



తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

స్వామిత్వ సర్వేను పూర్తి చేయాలి : డిపిఒ

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్

స్వామిత్వ సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలని డిపిఒ వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామిత్వ సర్వే, ఆస్తుల రికార్డులు, ఇంటి పన్నుల వసూలు, నాన్ టాక్స్ ఎంట్రీ, శానిటేషన్, చెత్త సేకరణ, క్లాప్ మిత్ర రెమ్యూనరేషన్, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రతాప్ రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాతున్న డిపిఒ వెంకటేశ్వరరావు

తిరుపతయ్యకు నివాళి

ప్రజాశక్తి-దర్శి

దర్శి పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు కొట్టె మల్లికార్జున తండ్రి కొట్టె తిరుపతయ్య దశదిన కర్మ గురువారం నిర్వమించారు. ఈ కారక్రమంలో టిడిపి యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని తిరుపతయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్నా, కాట్రాజు నాగరాజు, నగరపంచాయతీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీరు అందించాలి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపిడిఒ ఈశ్వరమ్మ తెలిపారు. మండల పరిధిలోని వెలుగొండ పంచాయతీని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా తాగునీటి ట్యాంకులను పరిశీలించారు. ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

నెగ్గిన అవిశ్వాసం సక్రమం కాదు..

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహరించారు. 24 మంది కౌన్సిలర్లకు గానూ కేవలం 19 మంది మాత్రమే అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తారు. ఆ నివేదికను కలెక్టర్‌కు పంపగా అక్కడనుండి ఎన్నికల కమిషన్ వరకు వెళ్లడం జరిగింది. పూర్తిస్థాయిలో మద్దతు లేకపోవడంతో అవిశ్వాసం నెగ్గలేదని ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పట్టించుకోలేదు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో జాప్యం జరగడంతో టిడిపి కీలక నేత ఒకరు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు విచారణలో ఎన్నికల కమిషన్ అవిశ్వాసానికి తగిన బలం లేదని తేల్చింది. ఈ కారణంగా చిర్లంచర్ల బాలమురళీకష్ణ చైర్మన్‌గా కొనసాగాలని మున్సిపల్ ప్రధాన కార్యాలయం ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ ఈ నెల 24న ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులు ఈ నెల 27న కీలక అధికారులు అందరికీ చేరాయి. ఈ ఉత్తర్వులను 20 రోజులుగా బయటకు రాకుండా జాగ్రత్త వహించడం గమనార్హం.



పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపిపి

పాస్టర్లకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి- కనిగిరి

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కనిగిరి ఎంపిపి దంతులూరి ప్రకాశం మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంపిపిని పాస్టర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ కాపరి రెవరెండ్ జాకప్ ఎఎన్.కుమార్, సంఘ పెద్దలు ప్రతాప్, కుంచం జక్కరయ్య, గోన సాంసన్, జోసఫ్ సిద్ధార్థ, వెంకటయ్య, పాస్టర్లు పరిసపోగు డగ్లెస్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి -హనుమంతుని పాడు

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఎంపిడిఒ కె. రంగ సుబ్బారాయుడు తెలిపారు. మండల పరిధిలోని హాజీపురం సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, సిబ్బంది హాజరు నమోదు ప్రక్రియ, గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేను పరిశీలించారు.

హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి - హనుమంతుని పాడు

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని ఎస్ఐ కె.మాధవరావు తెలిపారు. వాహనాలు నడిపేటప్పుటు వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు తమ వెంట ఉంచుకోవాలన్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అనంతరం వాహదారుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

టెట్ మినహాయింపుకు రిట్ పిటిషన్ వేయాలి

కలెక్టరేట్ వద్ద నిరసన ధర్నాలో యుటిఎఫ్ నేతల డిమాండ్

ప్రజాశక్తి - బాపట్ల

ఉపాధ్యాయ అర్హత టెట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్రంలో షుమారుగా లక్ష మంది ఉపాధ్యాయులకు ఆందోళన కలిగిస్తుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్ అన్నారు. యుటిఎఫ్ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండేళ్ళలోపు టెట్ అర్హత పొందాలని, లేకుంటే ఉద్యోగం నుండి తొలగించాలనే కోర్టు సూచన అన్యాయమని అన్నారు. ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ కోర్టు తీర్పు 2010కి ముందు నియామకమైన వారికి ఆందోళన కలిగిస్తుందని అన్నారు. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ఎన్‌సిటియు నిబంధనల మేరకు 2010 తరువాత నియామకమైన వారికి టెట్, డీఎస్సీ పరీక్షల్లో మెరిట్ సాధించినవారిని నియామకం చేశారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 1న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు 2010కి ముందు నియామకమైన వారికి ప్రాణ సంకటంగా మారిందన్నారు. 20ఏళ్ళు పైబడి సర్వీస్ కలిగిన వారు కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిట్ పిటిషన్ వేయాలని కోరారు. విద్యా హక్కు చట్టంలోని క్లాజ్ 23లోని సబ్ క్లాజ్ 2కు సవరణ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. దీనికి ఏవిధమైన ఆర్థిక భారం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దీంతో పాటు బోధనేతర పనులు పూర్తిగా తొలగించాలని అన్నారు., బదిలై రిలీవ్ కాని వారిని వెంటనే విడుదల చేసేందుకు అకడమిక్ ఇన్ స్పెక్టర్ ను నియమించాలని అన్నారు. లేకుంటే బదిలీలకు అర్థం లేదని అన్నారు. 10వ తరగతి 100 రోజుల యాక్షన్ ప్లాన్ సబ్జెక్ట్స్ కు కేటాయించిన పీరియడ్స్ మధ్య గ్యాప్ వల్ల ప్రిపరేషన్ ఇబ్బందిగా ఉందన్నారు. 2వ శనివారం, ఆదివారాలను యాక్షన్ ప్లాన్ నుండి మినహాయించాలని అన్నారు. సింగిల్ టీచర్స్ పనిచేసే చోట ఇన్‌స్పెక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ గంగాధర్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సహాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, పద్మ, కోశాధికారి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శులు బిక్షాలు బాబు, శ్రీనివాసరెడ్డి, సత్యన్నారాయణ, రాజేష్, సురేష్, హరిప్రియ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మద్దాల సురేష్, రాష్ట్ర కౌన్సిలర్ పాపారావు, తటవర్తి సుబ్బారావు, బాపట్ల, కర్లపాలెం, పివి పాలెం, చెరుకుపల్లి, చీరాల, వేటపాలెం, చినగంజాం, కారంచేడు, ఇంకొల్లు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భట్టిపోలు

సిఐటియు అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4వరకు విశాఖపట్నంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు పోస్టర్లు ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా కార్మికులు, సిఐటియు నాయకులు పాల్గొని దేశం, రాష్ట్రంలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలు లేక చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నారని సిఐటియు నాయకులు పి మనోజ్ కుమార్ అన్నారు. గ్రామాలు శుభ్రంగా ఉండాలంటే పంచాయతీ కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. దానికి అవసరమైన పౌష్టికాహారం పొందాలంటే కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. పిఎఫ్ అమలు చేయాలని, సబ్బులు, కొబ్బరి నూనె, యూనిఫామ్ ఇవ్వాలని అన్నారు. పంచాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికుల లాగా రూ.21 వేలు జీతం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, దహన సంస్కారాల ఖర్చులకు ఇచ్చిన జీఓలను 132, 142, 680 అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయితీల్లో కార్మికులు పట్టణాల్లో కార్మికులకు తేడా లేదని అన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలు సందర్భంగా జనవరి 4న విశాఖపట్టణం లో కార్మికులతో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. మండలంలోని పంచాయతీ కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.


పోస్టర్లు అవిష్కరిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

విశ్రాంత ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి - మార్టూరు

ఈనెల 20న స్థానిక ఎఫర్ట్ కార్యాలయ సమీపంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించనున్న విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం జయప్రదం చేయాలని ఆ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కొరిటాల రామారావు, ఎంఎస్ చిట్టిబాబు కోరారు. గురువారం స్థానికం గా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రావుల బాపయ్య చౌదరి, కరి కమలేశ్వరరావు, కోశాధికారి పుట్టం రాజు శ్రీరామచంద్ర మూర్తి పాల్గొంటు న్నారని తెలిపారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సబ్ ట్రెజరి కార్యాలయ పరిధిలోని సంతమాగులూరు, బల్లికురవ, యద్దనపూడి, మార్టూరు మండలాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.


కొరిటాల రామారావు

వందరోజుల యాక్షన్ ప్లాన్ పరిశీలన

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని దుద్దుకూరు ఎఆర్‌జెడ్‌పి హై స్కూలును తహశీల్దారు ఎం శ్రీనివాసరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి ఉపాధ్యాయులు విచారించారు. ప్రతిరోజూ సాయంత్రం 4 నుంచి 5 వరకూ 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. నిర్వహించిన పరీక్షా ఫలితాలు వెంటనే లీప్ యాప్ నందు అప్లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. రోజూ సాయంత్రం పరీక్ష నిర్వహిస్తున్నందున స్ట్రీమ్ లైన్‌లో ఉన్న విద్యార్థులను ప్రోత్సహించి వారిని స్కై స్టార్స్ స్థాయికి తేవడమే లక్ష్యమని తెలిపారు. సిలబస్ పూర్తయిందని తెలిపారు. టీచర్లు 12 మంది, విద్యార్థినీ, విద్యార్థులు 36 మంది హాజరైనారు. విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడుతూ ఎట్లా చదువుకోవాలో, రోజు నిర్వహించే పరీక్షలు వలన ప్రయోజనాలు ఏమిటో వివరించారు. శ్రద్ధతో చదివితే అన్ని సబ్జెక్టులు సులభంగా నేర్చుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఓ, విఆర్ఏలు, హెడ్మాస్టరు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహశీల్దారు ఎం శ్రీనివాసరావు

బీమా చట్ట సవరణ బిల్లుపై నిరసన

ప్రజాశక్తి - బాపట్ల

భీమా రంగంలో విదేశీ సంస్థలు పెట్టుబడులు వంద శాతానికి పెంచుతూ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన భీమారంగ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా స్థానిక జీవిత బీమా సంస్థ కార్యాలయ ఉద్యోగులు నిరసన తెలిపారు. స్థానిక ఎల్ఐసి కార్యా లయం వద్ద జరిగిన నిరసనలో జీవిత భీమా సంస్థ ఉద్యోగ సంఘాలైన ఐసిఇయు, క్లాస్– 2 ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సమయంలో ఈ నిరసన తెలిపారు. ఎల్ఐసి పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక నిర్ణయాలు తాము వ్యతిరేకిస్తున్నట్లు నినాదాలు చేశారు.


ఎల్ఐసి ఉద్యోగుల నిరసన


ఆట వస్తువులు బహుకరిస్తున్న రోటరీ సభ్యులు

విద్యార్థులకు ఆట వస్తువులు బహూకరణ

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నాగులపాలెం బదిరుల పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు గురువారం బహుకరించారు. రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ కుమార్తె మౌనిక పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు రూ.17వేల విలువైన ఆటవస్తువులు బహుకరించిన్నట్లు తెలిపారు. విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించారు. పాఠశాలకు ఏమైనా అవసరాలు ఉంటే ఎప్పుడైనా సరే భవిష్యత్తులో సహాయపడతానని అధ్యక్షుడు కృష్ణమోహన్ తెలిపారు. విద్యార్థులు చదువులతోపాటు ఆటల్లోనూ రాణించాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానందరెడ్డి, ఎజి నాగబైరు శ్రీనివాసరావు, నాగుబడి సుబ్బారావు, రావి సత్యనారాయణ, పోలిశెట్టి చంద్రశేఖరరావు, పాబోలు వెంకటేశ్వర్లు, భవనం రాజగోపాలరెడ్డి, కోడూరి సుబ్రహ్మణ్యచారి, తేళ్ల రమేష్ చంద్ర, లక్కింశెట్టి లక్ష్మణరావు, దోప్పలపూడి శేషుబాబు, కొల్లా సుబ్బారావు పాల్గొన్నారు.


బాపయ్యను సత్కరిస్తున్న దృశ్యం

బాపయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

ప్రజాశక్తి - నిజాంపట్నం

విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ఎంపియు పిఎస్ ఎక్స్ సర్వీస్మెన్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్కా బాపయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నాట్స్ చైర్మన్ పెన్నమనేని ప్రశాంత్, అధ్యక్షులు మందాడి శ్రీహరి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు ఉపాధ్యాయులు బాపయ్యకు జ్ఞాపిక, మెరిట్ సర్టిఫికెట్ ఇచ్చి దుస్సాలువాతో గురువారం సత్కరించారు. 24ఏళ్లుగా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి బాపయ్య చేసిన సేవలను పలువు ఉపాధ్యాయులు కొనియాడారు. ప్రస్తుతం ఎక్స్ సర్వీస్మెన్ కాలనీలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఎంఇఒ ఆర్ శోభాచంద్, జి శేషు గోపాలం అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న బాపయ్యను నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం పి శివన్నారాయణ, యుటిఎఫ్ మండల అధ్యక్షులు వై శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్‌రావు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు దబ్బకూటి హరిబాబు, పి సుబ్బారావు, ఆరిపున్నిస పాల్గొన్నారు.


విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వ్యాసరచన పోటీల్లో విజేతలకు అభినందన

ప్రజాశక్తి - పర్చూరు

జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానంలో గెలుపొందిన విద్యార్థిని కందుల నిషిని ఎంఇఒలు, ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉన్నత విద్యా పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా వేగవంతమైన పరిష్కారం అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో ఉప్పుటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని కందుల నిషి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని సైన్స్ జిల్లా అధికారి సాధిక్ ప్రకటించారు. విజేతలను స్థానిక ఎంఇఒ శివ కోటేశ్వరరావు, వెంకట్రామయ్య, హెచ్ఎం వసుంధర, విద్యా కమిటీ చైర్మన్, హోమియో వైద్యులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు బత్తుల రామకోటిరెడ్డి, వెంకటస్వామి అభినందించారు. ఈ విద్యార్థిని 23న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు విజయవాడలో పాల్గొననున్నట్లు తెలిపారు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - బల్లికురవ

స్థానిక విద్యా వనరుల భవనంలో మండల స్థాయిలో లెవెల్ 2 విభాగంలో 6, 7, 8 తరగతుల విద్యార్థులకు జరిగిన వ్యాసరచన పోటీల్లో వి కొప్పెరపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం సొంతం చేసుకోగా లెవెల్ 3లో 9, 10 తరగతుల విద్యార్థుల విభాగంలో బల్లికురవ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం సొంతం చేసుకున్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు ఈనెల 22న బాపట్లలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని ఎంఈఒలు కె శ్రీనివాసరావు, కె రమేష్ బాబు విద్యార్థులకు వివరించారు. పోటీలను ఆంగ్ల బోధకుడు ఇస్మాయిల్ నిర్వహించారు. విజేతలైన విద్యార్థులను అభినందించారు.

ప్రజాశక్తి 5
శుక్రవారం 19 డిసెంబర్ 2025

నేడు మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ శుక్రవారం ప్రకాశం జిల్లాలో పర్యటించనున్నట్లు స్త్రీ శిశుసంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ సువర్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్‌ను ఆమె సందర్శిస్తారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12.15 గంటలకు రాంనగర్ లోని బాలసదనం, శిశు గహాలను విజిట్ చేసి అక్కడ నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. డీఆర్డీఏ ట్రైనింగ్ సెంటర్‌లో మహిళా పారిశ్రామికవేత్తలతో ఇంట్రాక్షన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతపై వారి అభిప్రాయాలు తెలుసుకుంటారన్నారు.

ఎంసిహెచ్‌లో టిఫా స్కాన్ సదుపాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


ఎంసిహెచ్‌లో అందుబాటులోకి వచ్చిన టిఫా స్కాన్

నగరంలోని మాతాశిశు వైద్యశాలలో టిఫా స్కాన్ సదుపాయం అందుబాటు లోకి వచ్చింది. ఎపిఎంఐడిసి టిఫా స్కాన్‌కు అవకాశం ఉన్న లేటెస్ట్ ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్‌ను మాతా శిశు వైద్యశాలకు అంద జేసింది. తల్లి గర్భంలో పెరుగుతున్న శిశువులో పుట్టుకతో వచ్చే లోపాలు ఏమైనా ఉన్నాయా.? అని నిశితంగా పరిశీలించడానికి ఈ టిఫా స్కాన్ ఎంతో ఉపయోగపడుతుంది. దీన్ని 'టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫీటల్ అనోమలీస్' స్కాన్ అని కూడా అంటారు. తల్లి గర్భం దాల్చిన 18-22 వారాల మధ్య, శిశువు అవయవాలు, మెదడు, వెన్నెముక, గుండె, కాళ్లు, కడుపు, గర్భాశయం, మావి, బొడ్డుతాడు వంటి వాటిని నిశితంగా పరిశీలించి, శిశువు ఆరోగ్యంగా పెరుగుతోందని నిర్ధారించుకోవడానికి ఈ టిఫా స్కాన్ ఉపయోగపడుతుంది. ప్రైవేటు ల్యాబ్‌లలో ఈ టిఫా స్కాన్ చేయించుకోవాలంటే రూ.నాలుగు వేల నుంచి రూ.ఐదు వేల వరకు ఖర్చవుతుంది. టిఫా స్కాన్ సదుపాయం ఎంసిహెచ్‌లో అందుబాటులోకి వచ్చిందని, ఈ సదుపాయాన్ని ఒంగోలులో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని ఎంసిహెచ్ సూపరింటెండెంట్ వెంకట్రావు కోరారు.

మాజీ మంత్రి సురేష్‌ను కలిసిన 'బొట్లా'

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ


సురేష్‌ను కలిసిన 'బొట్లా'

రాష్ట్ర వైఎస్సార్సీపీ మీడియా ప్రతినిధిగా నియమించిన నేపథ్యంలో బొట్లా రామారావు పార్టీ పీఏసీ సభ్యులు, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తతంగా చర్చించారు. మీడియా విభాగం ద్వారా పార్టీ విధానాలు, ప్రజా సమస్యలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీని ప్రజల పక్షాన బలమైన ప్రతిపక్షంగా నిలబెట్టేందుకు ప్రతి కార్యకర్త కట్టుబాటుతో పనిచేయాలని ఆదిమూలపు సురేష్ ఈ సందర్భంగా సూచించారు. పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంలో మీడియా పాత్ర కీలకమని పేర్కొన్నారు.

బంగారం ఆన్‌లైన్
కొనుగోలు-అమ్మకాల నియంత్రణపై ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిజిటల్ బంగారం ఆన్‌లైన్‌లో దేశం మరియు విదేశాల్లో కొనుగోలు మరియు అమ్మకాలు జరుపుటకు నమోదయిన సంస్థలు, గత 5 సంవత్సరాలలో భారతీయులు కొన్న బంగారం విలువ, మొత్తం ఫిర్యాదులు మరియు అవగాహన కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయక మంత్రి పంకజ్ చౌదరి సమాధానమిచ్చారు. దేశం మరియు విదేశాలలో డిజిటల్ బంగారం ఆన్‌లైన్‌లో కొనుగోలు మరియు అమ్మకాలు జరిపి సంస్థలను నమోదు చేయబడలేదన్నారు. 2020 నుండి 2025 వరకు జాతీయ వినియోగదారుల హెల్ప్ లైన్ (టెలిఫోన్ సేవ) ద్వారా వచ్చిన డిజిటల్ బంగారానికి సంబంధించి దేశం మొత్తంలో వినియోగదారుల నుండి 371 పిర్యాదులు రాగా, ఆంధ్రప్రదేశ్ నుండి 17 వచ్చాయని తెలిపారు. ఆన్‌లైన్ డిజిటల్ బంగారం కొనుగోలు మరియు అమ్మకాలపై అవగాహన కల్పనకు ఎలాంటి కార్యక్రమాలు ప్రారంభించలేదని తెలిపారు. భారత సెక్యూరిటీలు మరియు మార్కెట్ల బోర్డు (సెబి) వారు రిజిస్టరు చేయబడిన మధ్యవర్తి సంస్థల ద్వారానే నియంత్రత బంగారు ఉత్పత్తుల చేయాలని, సెబి గుర్తింపబడని వెలుపల సంస్థల ద్వారా చేస్తే ప్రమాదాలు ఉండునని మరియు సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్లో పెట్టుబడిదారుల రక్షణ విదానమేదీ లేదని, అవగాహన కల్పించబడిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

ముప్పరాజు శేషయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కొండపి


దుప్పట్లు పంపిణీ చేస్తున్న సునీల్ కుమార్, షేక్ మాబు

కామ్రేడ్ ముప్పరాజు శేషయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సీ, ఎస్టీ స్టేట్ ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ తెలిపారు. కొండేపి మండలం పెరిదేపి గ్రామంలో భగత్‌సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 60 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం కామ్రేడ్ ముప్పరాజు శేషయ్య ఎనలేని సేవలు అందించాడని అన్నారు. ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజలు మన్ననలను పొందిన వ్యక్తి శేషయ్య అని అన్నారు. ఆయన స్ఫూర్తిని భగత్‌సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తీసుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటం చాలా గొప్ప విషయ మని అన్నారు. గ్రామంలో బడు గు బలహీన వర్గాల కోసం ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు అసోసియేషన్ వారు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. మాబు మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండి నడి పిన వ్యక్తి కామ్రేడ్ ముప్పరాజు శేషయ్య అని అన్నారు. భగత్ సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గ్రామంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను మనం దరం ముందుండి నడిపించాలని తెలిపారు. తహశీల్దార్ సేలం శ్రీనివాసరావు మాట్లాడుతూ శేషయ్యను ఆదర్శంగా తీసుకొని భగత్ సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసి ల్దార్, కొండేపి ఈవో రామకృష్ణ, డిఆర్డిఏ ఏబీఎన్ గోపీనాథ్, అం ద్రా మాల్యాద్రి,, కేజీ మస్తాన్, భగత్ సింగ్ కమిటీ సభ్యులు మల్లెల రమేష్, తాళ్లూరి బ్రహ్మ య్య, తాళ్లూరి ప్రభుదాస్ ,మల్లెల ప్రభుదాస్, లెక్కపోగు ఆశీర్వాదం, అశోక్ పాల్గొన్నారు.

వైపాలెంలో కేంద్ర అధికారి విస్తృత పర్యటన

ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో చర్చ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


సమస్యలు తెలుసుకుంటున్న కేంద్ర ప్రభుత్వ అధికారి శ్రీనివాసరావు

ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నియమించిన ప్రభాహరి అధికారి వి శ్రీనివాసరావు గురువారం యర్రగొండపాలెం మండలంలో విస్తతంగా పర్యటించారు. మండలంలోని శాంతినగర్, వెంకటాద్రిపాలెం, వీరభద్రాపురం, కొత్తపల్లి, బోయలపల్లి గ్రామాల్లో పర్యటిస్తూ వివిధ ప్రభుత్వ సంస్థలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆశ్రమ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ వైద్యశాలలను సందర్శించి అక్కడ అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశంపై లబ్ధిదారులను నేరుగా ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్యసేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషణ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పిరేషన్ బ్లాక్ లక్ష్యాలను సాధించాలంటే క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా పని చేయాలని, పథకాల అమలులో ఎక్కడా లోపాలు ఉండకూడదని కేంద్ర అధికారి స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఎంపీడీవో బండారు శ్రీనివాసులు, సిడిపివో హేమలత భాస్కర్, ఎంఈఓలు ఆంజనేయులు, మల్లునాయక్, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బయ్య, ఏటిడబ్ల్యూవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న కేంద్ర ప్రభుత్వ అధికారి శ్రీనివాసరావు

మండల పరిషత్ కార్యాలయంలో
రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-కొనకనమిట్ల


రికార్డులు పరిశీలిస్తున్న డిఎల్‌డిఒ

మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పనులకు సంబంధించిన రికార్డులను డిఎల్‌డిఒ శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. మండలంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. స్వామిత్వ సర్వే, యాక్టివైజేషన్, అభివృద్ధి పనులు, సర్వీసెస్, ఇంటి పన్నుల బకాయిలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ వర్మ, యుఆర్‌డి శ్రీదేవి, సిబ్బంది ఉన్నారు.

క్రిస్మస్ సందర్భంగా చీరలు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఒంగోలు శాఖ ఆధ్వర్యంలో సంతపేటలోని శివం శరణాలయంలో గురువారం పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు పాల్గొని మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సేవా భావాలకు ప్రతీక అని అన్నారు. క్రైస్తవ సోదర-సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ మహోన్నత విలువలు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ ప్రతినిధులు నారాయణస్వామి, రాజ్యలక్ష్మి, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, మోటుపల్లి వెంకటేశ్వర్లు (చౌదరి), శ్రీలక్ష్మి, శారద, సుజాత, విజయలక్ష్మి, చంద్రిక, రమణ, సురేఖ తదితరులు పాల్గొని.. కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

'సమగ్ర శిక్ష'లో సోషల్ ఆడిట్‌కు శిక్షణ..

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సమగ్ర శిక్ష పథకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు సోషల్ ఆడిట్ కీలకమని సమగ్రశిక్ష ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ అనిల్ కుమార్ దాసరి పేర్కొన్నారు. గురువారం నాడు సమగ్ర శిక్ష ఒంగోలు కార్యాలయంలో ఒంగోలు డివిజన్ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, సీఆర్ఎమ్‌టీలకు ఒకరోజు సోషల్ ఆడిట్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ అనిల్ కుమార్ దాసరి శిక్షణ ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో అమలవుతున్న డిసెంబర్ 24, 2025 నాటికి జిల్లాలో సోషల్ ఆడిట్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిధుల వినియోగం ప్రజలకు స్పష్టంగా తెలియాలంటే సోషల్ ఆడిట్‌ను బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ నోడల్ ఆఫీసర్ (సీఎంఓ) సోనీ రూత్, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీ జాలరత్నం, ఏఎంఓ పి. నాగేంద్ర నాయక్ పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్స్ హరిబాబు, రామక ృష్ణ, సోషల్ ఆడిట్ విధానాలు, నివేదికల తయారీపై అవగాహన కల్పించారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025ను పురస్కరించుకుని డిసెంబర్ 20వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు ఒంగోలు బండ్లమిట్టలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాస రచన, వక్త ృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి గురువారం నాడు సి.వి.రేణుక తెలిపారు. ఈ పోటీలు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో విడివిడిగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇంగ్లీష్‌లో ఎఫిషియంట్ అండ్ స్పీడీ డిఇస్పొజల్ త్రు డిజిటల్ జస్టిస్ , తెలుగులో డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం అనే అంశాలపై పోటీలు జరుగుతాయని తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.5,000, ద్వితీయ బహుమతిగా రూ.3,000, త ృతీయ బహుమతిగా రూ.2,000 చొప్పున (రెండు భాషల్లో విడివిడిగా) అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో విజేతలకు ప్రథమ బహుమతి రూ.10,000, ద్వితీయ బహుమతి రూ.7,500, తృతీయ బహుమతి రూ.5,000గా నిర?యించినట్లు వెల్లడించారు. కార్యక్రమాన్ని ఒంగోలు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, మరియు ఒంగోలు మండల విద్యాశాఖాధికారి, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.



నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

అంగన్‌వాడీ కార్యకర్తకు నివాళి

ప్రజాశక్తి - కొల్లూరు

కొల్లూరు గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తగా కేతవత్ సునీత పనిచేస్తుంది. అనారోగ్య కారణంగా ఆమె తన స్వగ్రామం బోస్‌నగర్‌లో చనిపోవడంతో ఆమె మృతదేహాన్ని శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడి యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు సందర్శించి ఆమె మృతదేహానికి గాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అమృతలూరు ప్రాజెక్టు అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు బసవమ్మ మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్త సునీత చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వ అధికారులు చొరవ చూపి రావాల్సిసిన డబ్బులు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలపై పనుల ఒత్తిడి తగ్గించాలని కోరారు. భౌతిక గాయాన్ని సందర్శించిన వారిలో అమృతలూరు ప్రాజెక్ట్ సూపర్వైజర్ కె సునీత, పజర్నిష, సిపిఎం నాయకులు టి కృష్ణమోహన్, సిఐటియు నాయకులు బి అగస్టిన్, బి సుబ్బారావు, అంగన్వాడి యూనియన్ నాయకులు ఎన్ నిరంజన్, మురాల ఆదిలక్ష్మి, వనజ, బాల త్రిపుర, సుందరి పాల్గొన్నారు.



మెటీరిల్ అందజేస్తున్న దృశ్యం

పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి చదువుతున్న 140 మంది విద్యార్థినీ, విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, దర్శి శాసన సభ్యులు బూచేపల్లి శివప్రసాదరెడ్డి దాతృత్యంతో బివి కృష్ణారెడ్డి సహకారంతో ప్రధానోపాధ్యాయులు పి గంగాధరరావు ఉచితంగా 10వ తరగతి సబ్జెక్ట్స్ కు సంబంధించి ఆల్‌ఇన్‌వన్ మెటీరియల్ అందించినట్లు బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మెటీరియల్ ద్వారా పరీక్షలు యందు మంచి మార్కులు సంపాదించుకోవడానికి, జ్ఞానాన్ని పెంచుకోవడానికి చదవాలని, క్రమశిక్షణ కలిగి తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని తెలిపారు. కార్యక్రమంలో 10వ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని శ్రీనివాస ఫర్టిలైజర్స్, మన గ్రోమోర్ సెంటర్ ఎరువుల షాపులను దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కె బాలాజీ నాయక్ తనిఖీ చేశారు. ఎరువుల లైసెన్స్‌లో ఓ ఫార్మ్ అనుమతి లేని 12.4 టన్నులు రూ.3.40లక్షల విలువైన ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఎరువుల డీలర్లుపై దగ్గరలో ఉన్న ఎరువులు వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేసి రైతులకు ఎప్పటికప్పుడు బిల్లులు ఇవ్వాలని అన్నారు. ఈ పాస్ యంత్రంలోని స్టాకు భౌతికంగా ఉన్న స్టాకు సమానంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్ తాజాగా ఉంచుకోవాలని తెలిపారు. ఎరువులు ఎంఆర్‌పి కన్నా ఎక్కువ ధరలకు అమ్మితే డీలర్లపై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

బాలింతలకు మొబైల్ ఆరోగ్య సేవలు

ప్రజాశక్తి - బాపట్ల

గర్భిణీలు, బాలింతలు, శిశువుల ఆరోగ్య సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'మొబైల్ ఆరోగ్య సేవలు' మరింత బలోపేతం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. కిల్కారి సేవలతో తల్లి, బిడ్డల సంరక్షణ' అనే అంశంపై ఆమె విలేకరులతో మాట్లాడారు. ఐవిఆర్ఎస్ ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం కాల్స్ ద్వారా ఆరోగ్య సమాచారంతో మెరుగైన్య వైద్య సేవలు అందుతాయని అన్నారు. కిల్కారి కాల్స్ గర్భిణీ 4వ నెల మొదలుకొని బిడ్డకు ఒక యేడాది వచ్చే వరుకు ఈ కాల్స్ వస్తాయన్నారు. ఈ కిల్కారి వాయిస్ కాల్స్ నెలకు ఒక సారి గర్భిణీ, బాలిశీతల మొబైల్స్‌కు వస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600403660 ఈ కాల్ నెంబర్‌ను గర్భిణీలు, బాలింతలు తమ మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకోవాలని అన్నారు. కాల్ వచ్చినపుడు ఫోన్లో మాట్లాడితే పూర్తి సమాచారాన్ని వినగలుగుతారని అన్నారు. ఒక వేళ మరల తిరిగి ఆదే సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వినవచ్చని అన్నారు. ఈ కిల్కారి సేవలు గర్భిణీలు, బాలిశీతలకు ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు.



డాక్టర్ విజయమ్మ

గుండ్లకమ్మ నిర్వాసితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో కందుల ఓబులురెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామమైన మణికేశ్వరంలో ప్రాజెక్టు అధికారులు ఆర్ఐ అరుణ, సర్వేయర్ కోటంరాజు పర్యటించారు. నివేశ స్థలాలు అందరికి రావాలని, పునరావాస కాలనీలో మౌలిక వసతుల అంశాలపై నివేదిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా టిడిపి నేత షేక్ కరిముల్లా గ్రామంలోని ఎస్సీ కాలనీ లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని తెలిపారు. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన కొంతమందికి నివేశస్థలాలు కేటాయింపు జరిగి ఇళ్ళ పట్టాల పంపిణీ చేయలేదని తెలిపారు. భూసేకరణ పనులు వేగవంతం చేసి, ముంపుకు గురైన నిర్వావాసితుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బడావలి, మేకల ఆదినారాయణ, మాథ్యూస్, అబ్రహం, సుధా, ఫకీర్, కాలేషా, ప్రకాష్, విఆర్ఓ ధారవి పాల్గొన్నారు.



పర్యటిస్తున్న గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులు

అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు



ఎరువుల దుకాణంలో తనిఖీలు

ప్రజాశక్తి - బాపట్ల

ఎరువులకు అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువుల షాపుల తనిఖీ అధికారి, ఎడిఎ టి రత్నకుమారి హెచ్చరించారు. మండలంలోని వెదుళ్ళపల్లి సాంబశివ ఫర్టిలైజర్స్ షాపును ఆమె తనిఖీ చేశారు. రూ.6 లక్షల విలువైన ఫామ్‌లో చేర్చని ఎరువుల విక్రయాలు నిలిపివేసినట్లు తెలిపారు. ఎరువుల నిల్వలు, ఈ పాస్ మెషిన్‌లో నిల్వ సమానంగా ఉండాలని అన్నారు. ఎరువుల నిల్వలో తేడాలు ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో ఎఒ కె శారద పాల్గొన్నారు.

అద్దంకి : ఈ పోస్ మిషన్‌లో వాస్తవ నిల్వలు సరి చూసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కె సుదర్శనరాజు తెలిపారు. అద్దంకి, కొరిశపాడు మండలాల్లో ఎరువుల దుకాణాలపై గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతులకు అమ్మిన ప్రతి ఎరువు ఈ పోస్ మిషన్‌లో నమోదు చేయాలని చెప్పారు. లేకపోతే కేంద్ర ప్రభుత్వం నుండి ఎరువులు జిల్లాకు రావని తెలిపారు. 2 మండలాల్లో ఈ పోస్ మిషన్‌కు, వాస్తవ నిల్వలకు సరిపోయాయని తెలిపారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ, కొరిశపాడు ఎఒ రామ్మోహనరెడ్డి పాల్గొన్నారు.



ఈపాస్ మిషన్లు పరిశీలిస్తున్న ఎడిఎ కె సుదర్శనరాజు

పోలియో చుక్కలు వేయించాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండలంలోని కూచినపూడి పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ బొర్రా గౌతమి తెలిపారు. ఈ నెల 21న జరగబోయే పోలియో చుక్కల కార్యక్రమంలో 5ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని కోరారు. ఉదయం 7 నుంచే పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది సిద్ధంగా ఉంటారని అన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు.

అద్దంకి : పట్టణంలోని కాకానిపాలెం యుపిహెచ్‌సి నందు పల్స్ పోలియో నిర్వహణపై గురువారం శిక్షణ నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ హేమాధురి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిహెచ్ఈఓ ఎస్‌కెఎం జానీ, ఎఎన్ఎం, ఆశా ఎడబ్ల్యులు మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా వ్యాధిని నిరోధక శక్తి పెంచుకోవచ్చని పేర్కొన్నారు. డిసెంబర్ 21న జరిగే ఈ పల్స్ పోలియో ప్రోగ్రాంను గ్రామాల్లోని తమ పిల్లలకు తప్పక మహమ్మారిని తరిమివేయడం కోసం పోలియో చుక్కలు వేయించాలని కోరారు.



మాట్లాడుతున్న డాక్టర్ గౌతమి



మాట్లాడుతున్న శివధర పూర్ణచంద్ర

రోటరీ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మేదరమెట్ల జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టారు. రోటరీ సభ్యులు మిత్రులు, ఇంట్రాక్ట్ క్లబ్ సభ్యులు, హైస్కూల్ విద్యార్థులు , పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు తోట్టెంపూడి ఆంజనీదేవి, ఎర్రిబోయిన శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, తమ్మన శ్రీనివాసరావు పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు బాచిన శివధర పూర్ణచంద్ర మాట్లాడుతూ రోటరీ క్లబ్ అంటే అవగాహన కలగడానికి పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంట్రాక్ట్ క్లబ్ వల్ల వారిలో స్నేహభావం, సేవ తత్వం, నాయకత్వం లక్షణాలు, అలవాడతాయని అన్నారు. సహజంగా మంచి పౌరుల లక్షణాలు ఏర్పడతాయని తెలిపారు.



అవగాహనా కల్పిస్తున్న శక్తి టీం బృందం

మహిళలకు అండగా శక్తి యాప్

ప్రజాశక్తి - చీరాల

ఎస్‌పి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు డీఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో శక్తి టీం ఇన్‌చార్జ్ ఎ హరిబాబు శక్తి యాప్‌పై రామాపురంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో చెప్పారు. శక్తి హెల్ప్‌లైన్ నంబర్ల వివరాలు తెలిపారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, చట్టపరమైన చర్యలు, సైబర్ క్రైమ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం పొందవచ్చని తెలిపారు. మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పిసి సుబ్బారావు, డబ్ల్యుపిసి సిహెచ్ సునీత, బి ధనలక్ష్మి పాల్గొన్నారు.

వేటపాలెం : మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్‌ను ఎలా వినియోగించుకోవాలో మండలంలోని రామాపురంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శక్తి టీం ఇన్చార్జ్ ఎ హరిబాబు, పిసి సుబ్బారావు, స్థానిక మహిళా పోలీసు సిహెచ్ సునీత, బి ధనలక్ష్మి పాల్గొన్నారు.

శనగ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రస్తుతం శనగలు ధర మరింత దిగజారిందని, దీనితో సెనగ సాగు చేసిన రైతులు గతంలో సెనగ గిడ్డంగుల్లో నిల్వరించిన రైతుల్లో ఆందోళన పెరిగిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రామారావు అన్నారు. ఎర్ర సెనగలు ప్రభుత్వమే కనీసం రూ.7 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పకృతి వైపరీత్యాలు, తెగుళ్లతో రైతాంగం నష్టపోతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో ఇంకా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. నిల్వ ఉన్న శనగలు కొనుగోలు చేయకపోతే రైతాంగాన్ని, వ్యవసాయాన్ని కాపాడుకు నేందుకు రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం కార్యదర్శి కె రామకోటేశ్వరరావు అన్నారు. ఎప్పుడో 8ఏళ్ల క్రితమే క్వింట రూ.10వేలు అమ్మిన శనగలు ధర ప్రస్తుతం రూ.5వేలకే కొనుగోలు చేయటం దారుణం అన్నారు.



టి రామారావు



కె రామకోటేశ్వరరావు

శనగ రైతులను ఆదుకోవాలని ఆందోళన

ప్రజాశక్తి - ఇంకొల్లు

శనగల ధర రోజు రోజుకు దిగజారుతుంది. జె జై లెవెన్ ఎర్రసెనగల ధర క్వింటా రూ.5వేల నుంచి రూ.5100 లోపే పలుకుతుంది. దీంతో శనగ సాగు చేసే రైతులు ఆందోళనలో ఉన్నారు. మద్దతు ధర రూ.5750 ప్రకటించి నప్పటికీ ప్రభుత్వ రంగ సంస్థలైన మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోలు ప్రక్రియ ఈ ఏడాది చేయలేదు. దీంతో మార్కెట్లో శనగల ధరలు మరింత దిగజారాయి. వ్యాపారులు కారు చౌకగా కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ట్రంపు పెంచిన సుంకాలను దృష్టిలో ఉంచుకొని స్వదేశీ వస్తువులే వాడండి విదేశీ వస్తువులు వాడవద్దని పిలుపునిచ్చారు. ఊరందరినీ ఉల్లి తినొద్దని చెప్పాను కానీ మన ఇంట్లో తినొద్దని చెప్పలేదనే సామెతలా శనగల కొనుగోళ్ల పరిస్థితి మారింది. స్వదేశీ వస్తువులే వాడండని చెబుతున్నప్పటికీ స్వదేశీ పంట లు మాత్రం ప్రభుత్వాలు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకుండా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. దీంతో మన రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర, మద్దతు ధర దక్కకుండా నష్టపోతున్నారు.


కోల్డు స్టోరేజ వద్ద శనగల లోడింగ్

విదేశీ పంటలు దిగుబడి చేసుకుంటే భవిష్యత్తులో ఇలానే స్వదేశీ పంటల ధరలు దిగజారితే రైతులు పంటలు పండించటం కష్టతరం అవుతుంది. రైతు మనుగడకు కష్టమే అవుతుంది. ఈ ఏడాది వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు నెలలో ఎర్ర సెనగలు రూ.6200 ధర పలికింది. అది నామమాత్రంగా కొన్ని రోజులే నిలకడగా ఉంది. ఆ సమయంలో రైతులు ఎక్కువ మంది సరుకు అమ్ముకోలేదు. వ్యాపారులు తెలివిగా కొంతమంది అమ్ముకున్నారు. ఆ తర్వాత రోజు రోజుకు శనగల ధర దిగజారుతుంది.దిగజారిన తెల్లశనగలుకాగ్ 2 వంటి ప్రత్యేక రకాలైన తెల్లశనగల ధరలు మరింత కిందకు వచ్చాయి. క్వింట రూ.10వేల పైన పలికిన ధర ప్రస్తుతం రూ.5400 కంటే తక్కువకే అడుగుతున్నారు. అసలు తెల్ల సెనగలు కొనుగోలు చేయడం లేదని రైతులు చెబుతున్నారు. కోల్డ్ స్టోరేజీల్లో ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో అమ్ముడుపోగా ఇంకా 80 లక్షల టిక్కీలు నిల్వ ఉన్నాయి.దిగుమతులతోనే దిగజారిన ధరలుకేంద్ర ప్రభుత్వం ప్రపంచ వ్యాపార ఒప్పందంలో భాగంగా శనగలు విదేశాల నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది. ఆస్ట్రేలియా, టాంజేనియా, కెనడా, మయన్మార్ వంటి దేశాల నుంచి ఎర్ర, తెల్ల శనగలు దిగుమతి చేసుకుంటుంది. దీంతో స్వదేశీ శనగలు కొనుగోలుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. ఆ దేశాల నుంచి నాణ్యమైన శనగలు తక్కువ ధరకే వస్తున్నాయని వ్యాపారులు తెలుపుతున్నారు. దీంతో వ్యాపారులు స్వదేశీ శనగల కొనుగోలుకు ధరలు పెట్టటం లేదు. ప్రభుత్వ సంస్థలను రంగంలోకి దింపి మద్దతు ధరకు శనగలు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.


అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లు అందిస్తున్న నరేంద్ర వర్మ

అంగన్‌వాడీలు మరిన్ని సేవలందించాలి

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు అందజేస్తున్న మొబైల్ ఫోన్లను సద్వినియోగం చేసుకుని సేవలు మరింత సమర్థవంతంగా నిర్వహించాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్‌వాడీలకు 5జి మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న మొబైల్ ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగవంతంగా నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన 4జి ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో సేవల ప్రావీణ్యం తగ్గకుండా ఉండేలా 5జి నెట్‌వర్క్ ఫోన్లను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిడిపిఓ శివపార్వతి, అంగన్‌వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న అన్నం సతీష్

తొలగించిన విగ్రహాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

రోడ్ల విస్తరణ సందర్భంగా పట్టణంలోని జిబిసి రోడ్డులో తొలగించిన విగ్రహాలు యథావిధిగా ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఉంచిన తొలగించిన విగ్రహాలు ఆయన పరిశీలించారు. వాటిని యథా స్థానంలో తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతూ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణంలో రహదారి విస్తరణలో భాగంగా తొలగించిన విగ్రహాలను యధా స్థానంలో తిరిగి ఏర్పాటు చేయాలని అన్నారు. ఆమహనీయులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

21న పల్స్ పోలియో జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈనెల 21న జరిగే జాతీయ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అబ్రహం లింకన్ సూచించారు. వైద్య సిబ్బందితో గ్రామంలో ర్యాలీ, మానవ హారం గురువారం నిర్వహించారు. 0 నుండి 5 ఏళ్లలోపు చిన్నారు లందరికీ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. రెండు చుక్కల మందు జీవిత కాలం రక్షణగా ఉంటుందని తెలిపారు. సమీపంలోని సిబ్బందికి ఒక రోజు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమం లో డాక్టర్ పవన్ చైతన్య, వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - వేమూరు

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని జనసేన గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు. చుండూరు మండలం మండూరులో అరవింద సేవా సమితి అధ్యక్షుడు ముందంగి ప్రభుదాస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అరవింద సేవా సమితి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా పేదలకు నిత్యావసరాలు అందించడం అభినందనీయమని అన్నారు. 100 మంది మహిళలకు చీరలు, 100 మందికి బియ్యం, 100 మందికి రగ్గులు అందజేశారు. అనంతరం భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్నంగి హైజాక్, ట్రస్టు నిర్వాహకులు మున్నంగి క్రాంతి, జనసేన నాయకులు కె విజయ్, సోమరౌతు బ్రహ్మం పాల్గొన్నారు.


చీరలు పంపిణీ చేస్తున్న తన్నీరు ప్రసాద్

చీరాల : శాంతి, ప్రేమ క్రిస్మస్ పండుగ సందేశమని 2వ పట్టణ సీఐ నాగభూషణం అన్నారు. కొత్తపేట పంచాయతీ ప్రసాద్‌నగర్‌లో కూటమి నాయకులు తన్నీరు ప్రసాద్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు చేయూత ఇస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా పేదలకు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బత్తుల రామారావు, పాస్టర్ యసనమల శ్యాముల్, మాజీ వార్డు సభ్యులు పాలక శ్రీను, పేరాల జనార్ధన్, ప్రశాంత్ గౌడ్, చుండూరు సాంబయ్య, శ్రీనివాసరావు, సంఘ పెద్దలు యోహాను, చిన్నా, ఆనంద పాల్గొన్నారు.

రేపల్లె : మండల సమైక్య కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎపిడిఐ రవిబాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా చేసుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని అన్నారు. కార్యక్రమంలో ఎపిఎం అత్తులూరి గోపి, సిసి సొంటి పూర్ణచంద్రరావు, దున్న ఆనంద్, ఎండి నూరీన్ నిస్సా, సోమేశ్వరి, అకౌంటెంట్ ప్రసన్న, యానిమేటర్లు సంధ్య, తిరుపతమ్మ, రమణ రమణ, మల్లేశ్వరి, మరియమ్మ పాల్గొన్నారు.


బల్లికురవ : మానవాళికి క్రీస్తు బోధనలు అనుసరించాలని, ప్రేమ, క్షమ, దయ, దేవుని బోధన సారాంశమని క్లస్టర్ ఇంచార్జి మల్లినీడి గోవిందరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరయ్యారు. క్రిస్మస్ కేకు కోసి ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. పరోపకారం, పశ్చాత్తాపం, దేవునికి లోబడటం, ప్రజల పట్ల సంపూర్ణ ప్రేమ కలిగి పరస్పరం సోదరభావంతో మెలగాలని అన్నారు. అప్పుడే క్రీస్తు బోధనలకు సార్థకత ఏర్పడుతుందన్నారు. సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య మాట్లాడుతూ ఇతరుల పట్ల ప్రేమ, కరుణ చూపించటం, శత్రువులను కూడా ప్రేమించటం క్రీస్తు బోధనల సారాంశం అన్నారు. ప్రజలంతా క్రీస్తు బోధనలు అనుసరిస్తూ నీతివంతులుగా మెలగాలని అన్నారు. కార్యక్రమంలో పేదెబ్బ సీనియర్ నాయకులు పావులూరి ఏడుకొండలు, సర్పంచ్ పందిరి అంజిబాబు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, సీసీలు పేరయ్య, డేవిడ్, ప్రమీల, దమ్ము అంజయ్య పాల్గొన్నారు.


గాయపడిన చికిత్స పొందుతున్న విద్యార్థులు

పిచ్చికుక్క దాడిలో విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలో 8 మంది విద్యార్థులపై పిచ్చికుక్క దాడి చేసింది. స్థానిక 8వ వార్డులో స్కూలుకు వెళుతున్న విద్యార్థులపై పిచ్చికుక్క ఒకసారి దాడి చేసి గాయపర్చింది. గాయపడ్డ విద్యార్థులకు ప్రభుత్వ వైద్యశాలలో వాక్సిన్ ఇచ్చి వైద్యం చేశారు. తేదీల వారీగా రేబిస్ ఇంజక్షన్లు చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


గాయపడ్డ క్షతగాత్రులు

కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కామేపల్లి సమీపంలో గుంటూరు, కర్నూలు రహదారిపై గురువారం రాత్రి సమయంలో కారు, మోటార్ సైకిల్ ఢీ కొన్న ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన దావీదు, రామకృష్ణ ఇరువురు మోటారు సైకిల్‌పై గురువారం పుట్టావారిపాలెం అడ్డ రోడ్డు గ్రామానికి చేరుకున్నారు. సాయంత్రం వరకు అడ్డరోడ్డులోనే ఉండి తిరిగి తమ బైకుపై తమ గ్రామానికి వెలుతుండగా కామేపల్లి సమీపానికి రాగానే వినుకొండ వైపు నుండి నరసరావుపేట వెళుతున్న కారును ఢీకొట్టారు. దీంతో రామకృష్ణ, దావీదు రోడ్డుపై పడిపోయి తీవ్ర రక్త గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ పట్టాభిరామయ్య ఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను 108 వాహనం ద్వారా నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

అడవిని తలపిస్తున్న కాకానికుంట

ప్రజాశక్తి - అద్దంకి

ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆనాటి ప్రభుత్వాలు, సంస్థలు, చెరువులు, కుంటలు, దేవుని మాన్యాలు ఏర్పాటు చేశాయి. కాలక్రమేనా ప్రజలు వాటిని ఆక్రమించుకుని ఎవరికి వారే రూ.కోట్లు గడిస్తున్నారు. పట్టణ సమీపంలోని కాకాని కుంట కోసం అప్పటి కాకాని పెద్దలు కొంత భూమిని వదిలివేశారు. 2015లో కాకానికుంటను నీరు చెట్టు పథకం కింద రూ.55 లక్షలతో పూడిక తీయడంతోపాటు అభివృద్ధి పనులు చేశారు. మున్సిపల్ నిధులు రూ.10 లక్షలతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. కట్టపై పచ్చని మొక్కలు పెంచారు. చెరువు వద్ద కూర్చోవడానికి దాతలు బల్లలు ఏర్పాటు చేశారు. ఈ


ప్రస్తుతం చిట్టడవిని తలపిస్తున్న కాకాని కుంట

క్రమంలో ఏమైందో తెలియదు గానీ కొంతమంది తమకు ఈ కుంటలో స్థలాలు మంజూరు చేశారని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో చెరువు కట్టపై పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడవిలా తయారైంది. నేడు కళావిహీనంగా కాకానికుంటకాకాని కుంటను గత టిడిపి ప్రభుత్వంలో నీరు - చెట్టు కింద అభివృద్ధి చేసి చెరువుకు నీరు నింపారు. దీంతో అప్పట్లో చూడడానికి ప్రజలకు ఎంతో చూడముచ్చటగా ఉందని పట్టణ ప్రజలు అంటున్నారు. ఆ ప్రాంతంలో వాకింగ్ చేస్తూ పచ్చటి చెట్ల నుండి వచ్చే గాలితో పాటు చెరువులో నీటిపై చల్లటి గాలిని ఆస్వాదించారు. ప్రస్తుతం అది కళ విహీనమైంది. వాకింగ్ ట్రాక్ అంతా పిచ్చి మొక్కలతో చిట్టడవిని తలపిస్తుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కాకానికుంట అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

100 శాతం ఎఫ్‌డీఐలతో

ప్రజాధనానికి తీవ్ర ముప్పు

ఎల్ఐసీ కార్యాలయం వద్ద ఐసీఈయూ ధర్నా


ధర్నా చేస్తున్న యూనియన్ నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బీమా రంగాన్ని కార్పొరేట్, విదేశీ పెట్టుబడిదారుల చేతుల్లోకి నెట్టే 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐ) అనుమతులు ప్రజల పొదుపు ధనానికి తీవ్ర ముప్పుగా మారుతాయని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసీఈయూ) నేతలు హెచ్చరించారు. ఈ ప్రజాకంటక నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం ఒంగోలు ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ఐసీఈయూ ఒంగోలు బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఐసీఈయూ నెల్లూరు డివిజన్ ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న చట్టాల వల్ల ఇన్సూరెన్స్ సంస్థల్లో ప్రజలు పెట్టే డబ్బులకు ప్రభుత్వ భరోసా ఉందన్నారు. కానీ కొత్త ఇన్సూరెన్స్ బిల్లు అమలులోకి వస్తే ఆ భరోసా కూలిపోతుందని, విదేశీ కంపెనీల లాభాల కోసమే ఈ మార్పులు తెస్తున్నారని విమర్శించారు. ప్రజల భద్రతను తాకట్టు పెట్టే ఈ బిల్లును కార్మికులు, ప్రజలు కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూనే మరోవైపు ప్రజలకు నష్టం కలిగించే ఆర్థిక విధానాలు అమలు చేస్తోందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలే మార్గమని తెలిపారు. ధర్నాకు ఎల్ఐసీ క్లాస్-వన్ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు కె.నాగేశ్వరరావు, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రకాశం జిల్లా కన్వీనర్ రాజీవ్ రతన్ దేవ్, ఎల్ఐసీ ఏఓఐ డివిజన్ సహాయ కార్యదర్శి పి.ఆంజనేయులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఐసీఈయూ బ్రాంచి అధ్యక్షులు యస్.వి.యస్. మల్లిఖార్జునరావు, కార్యదర్శి బి.కేశవరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉపాధి' చట్టాన్ని

నిర్వీర్యం చేసే కుట్రలను తిప్పికొట్టాలి

ప్రజాసంఘాల పిలుపు


గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గ్రామీణ పేదల జీవనాధారంగా నిలిచిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘం, కౌలు రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో నాలుగు సంఘాల సంయుక్త సమావేశం నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. అనంతరం నిరసన కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు పెంట్యాల హనుమంతరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదల సుదీర్ఘ పోరాటాల ఫలితమని గుర్తు చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈ చట్టాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తూ పేదలపై దాడి చేస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. 2005లో వామపక్షాలు పార్లమెంట్లో బలమైన శక్తిగా ఉన్నప్పుడు మంత్రి పదవులను కూడా త్యాగం చేసి గ్రామీణ పేదలకు ఉపాధి గ్యారెంటీ చట్టం కావాలని డిమాండ్ చేయడం వల్లే యూపీఏ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. పేదరిక నిర్మూలన, వలసల నివారణ, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల సష్టి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల వంటి లక్ష్యాలతో ఈ చట్టం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. దీని వల్ల గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టపడటానికి దోహద పడిందన్నారు.

మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్య భావనకు అనుగుణంగా ఈ చట్టానికి ఆయన పేరు పెట్టారని, కానీ మహాత్ముని పేరుతో ఉన్న చట్టాన్నే నేడు కేంద్రంలోని ఆర్ఎస్ఎస్-బీజేపీ ప్రభుత్వం చంపే ప్రయత్నం చేస్తోందని వారు ఆరోపించారు. రెండు పూటలా పని చేయాలనే నిబంధనలు, నెట్వర్క్ లేకున్నా ఫోటోలు తప్పనిసరి చేయడం, నెలల తరబడి వేతనాలు పెండింగ్ పెట్టడం వంటి చర్యలతో చట్టాన్ని బలహీనపరిచారని అన్నారు. ఉపాధి నిధుల్లో కేంద్రం వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించి, రాష్ట్రాలపై 40 శాతం భారం మోపడం ద్వారా చట్టాన్ని అమలుకాని స్థితికి తీసుకువెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాలు ఈ భారాన్ని మోయలేని పరిస్థితుల్లో ఉపాధి హామీ పూర్తిగా కుదేలవుతుందని హెచ్చరించారు.

కేంద్ర, ప్రభుత్వ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించాలని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఉద్యమాలు చేపట్టేందుకు ప్రజలు, ప్రజా సంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గంగవరపు రమేష్‌బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు, పి.శ్రీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సొంత పిల్లలుగా భావించాలి

- అనాథలకు రక్షణ కల్పించాలి - అధికారులకు జేసీ ఆదేశం


జేసీ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమాజంలో అనాథ పిల్లలను సొంత పిల్లలుగా భావించి వారికి రక్షణ కల్పించాలని సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. స్థానిక జేసీ చాంబర్లో గురువారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల అధికారులతో సమావేశం జరిగింది. అన్ని సీసీఐ యాజమాన్యం వారి పరిధిలోని పిల్లల రక్షణ,సంరక్షణ వివరాలు జెసి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు వారు అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సమాజం లోని అనాథ లేదా తల్లిదండ్రులు లేని పిల్లలను అనాథ పిల్లలు కాకుండా సొంత పిల్లలుగా భావిస్తూ వారిని తీర్చిదిద్దే బాధ్యత మన దేనని తెలిపారు. సీసీఐలో ఏమైనా ఇబ్బం దులు, అవసరాలు తన దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ప్రతి సీసీఐ లో ఉన్న ఆర్ఫన్ సెమి ఆర్ఫన్ పిల్లలకు బర్త్ సర్టిఫికెట్స్, ఆధార్ సమకూర్చాలని డిసిపిఓను జెసి ఆదేశించారు. 18 సంవత్స రాలు దాటిన పిల్లలు వారి కాళ్ళ పై వారు నిలబడేలా స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ అందించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ ఎస్.సువర్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.దినేష్ కుమార్, మిషన్ శక్తి కోఆర్డినేటర్ ఇవాంజెలిన్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలను

ప్రైవేటీకరిస్తే సహించం

వంటావార్పు కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 590ని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిచో పెద్దఎత్తున ఉద్యమిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పాలకవర్గాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిలో కొనసాగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ వద్ద వంటావార్పు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఈశ్వరయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ పాలనను మరిచిపోయారని, అన్ని శాఖలను పిపిపి మోడల్లోకి తీసుకురావాలని ఆరాటపడుతున్నారని అలాంటప్పుడు ముఖ్యమంత్రి పదవి కూడా పిపిపి పద్ధతిలో ఉంటే బాగుంటుందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణగౌడ్ ఎస్కె యాసిన్ పార్టీ నాయకులు అందే నాసరయ్య నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఎస్కే కాసిం తదితర నాయకులు ప్రసంగించారు.

మెప్మా ఆర్‌పీలకు శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మెప్మా ఆర్‌పీలకు ఒకరోజు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమం గురువారం నాడు ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థ ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ చాలా కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ఒంగోలు గా తీర్చిదిద్దాలంటే, అందరూ చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు అందించాలన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఘన వ్యర్ధాల నిర్వహణ తడి పొడి హానికర ప్లాస్టిక్ వేస్ట్ మరియు ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డులో ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలను తెలియజేశారు. యం.యస్. డబ్ల్యూ బల్క్ వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, యం.యస్.డబ్ల్యూ రూల్స్ 2016 తదితర విషయాల పైన శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్ గా డాక్టర్ కె. శ్రీనివాస్, హరీష్ శిక్షణ ఇచ్చారు. అనంతరం ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా నగర మేయర్ ప్రకటిస్తూ గోడ పత్రికలు విడుదల చేశారు. నగరపాలక సంస్థ సిబ్బందికి అల్ ఇండియా ఇన్స్టిట్యూట్ అఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారి సహకారంతో స్టీల్ వాటర్ బాటిల్స్ మేయర్, కమిషనర్ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ మెప్మా సి ఎమ్. ఎమ్ సంతోష్ మరియు సి. ఓ లు మరియు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది,, పాల్గొన్నారు.

చెత్త సేకరించే వారి కోసం 'నమస్తే'

- ఒంగోలులో పేర్లు నమోదు కార్యక్రమం
- కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్


ఒంగోలు నగర మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ భాగస్వామ్యంతో చెత్త కాగితాలు, ప్లాస్టిక్ డబ్బాలు సేకరించి జీవనం సాగించే కార్మికుల నమోదు కార్యక్రమాన్ని గురువారం నాడు ఒంగోలు పట్టణంలోని పివిఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఒంగోలు నగరపాలక సంస్థ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) పథకంలో భాగంగా చెత్త సేకరణ చేసే వారి పేర్లు నమోదు ప్రక్రియ చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ పథకం ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరుకునేవారు, జుట్టు సేకరించేవారికి, అనధికార పారిశుధ్య కార్మికులకు వృత్తి పరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య ప్రయోజనాలు, కల్పించుటకు తోడ్పడుతుందని, ఈ పథకం ద్వారా నమోదు చేసుకున్న వారికి పి.పి.ఈ కిట్‌లు అందజేయడం జరుగుతుందని అన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ స్టేట్ కోఆర్డినేటర్ టి.అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా నమోదు చేసుకున్న వారికి వత్తిపరమైన గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని, గ్రూపులను ఏర్పాటు చేసి సబ్సిడీ కింద వాహనాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆధార్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి ఆధార్ కార్డులు తీయించడం జరుగుతుందని, జీరో బ్యాంక్ అకౌంట్ లో ఈ శ్రమ కార్డులు ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడడం ఈ పథకం లక్ష్యమని తెలిపారు. చెత్త సేకరణ చేసే వారి పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో చదివే వారికి ఈ పథకం ద్వారా ఆ పాఠశాలలో ఫీజులను చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కో - ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఎం. వైష్ణవి, మున్సిపల్ శానిటరీ సూపర్వైజర్ నూకతోటి పిచ్చయ్య, డివిఆర్సి స్టేట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎం. హేమలత శానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్.కె.బాబ్జి, ఎం శ్రీనివాసరావు, కె ఆంజనేయులు, వెంకటసుబ్బయ్య, డి శ్రీనివాసరావు, ఇండియా పోస్ట్ బ్యాంక్ మేనేజర్ కే అనిల్ కుమార్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వైదనలో మంత్రుల పర్యటన

ప్రజాశక్తి-బల్లికురవ




మండలంలోని వైదన గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి శుక్రవారం నాడు పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు బాపట్ల జిల్లా బల్లికురవ మండలం వైదన గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11:00 గంటలకు అదే గ్రామంలో నూతనంగా ఆధునీకరించిన సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ప్రారంభిస్తారు.